02-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అమృతవేళ లేచి మెడిటేషన్ లో కూర్చోండి, ఈ విధంగా ఆలోచించండి - నేను ఆత్మను, మా బాబా తోట యజమాని, వారే నావికుడు, నేను వారి సంతానాన్ని, యజమానులుగా అయి జ్ఞాన రత్నాలను స్మరించండి"

ప్రశ్న:- ఏ విషయం యొక్క మహత్వము ప్రపంచములో కూడా ఉంది, అలాగే తండ్రి వద్ద కూడా ఉంది?

జవాబు:- దానము యొక్క మహత్వము. పిల్లలైన మీరు దయార్ద్ర హృదయులుగా అయి అందరిపైనా దయ చూపించాలి. అందరికీ అవినాశీ జ్ఞాన రత్నాలను దానమివ్వాలి. దానం చేసేవారికి చాలా మహిమ జరుగుతుంది. వార్తాపత్రికల్లో కూడా వారి పేరు వెలువడుతుంది. కావున మీరు కూడా అందరికీ దానం చేయాలి అనగా మెడిటేషన్ నేర్పించాలి.

పాట:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు... (ముఝ్ కో సహారా దేనే వాలే...)

ఓంశాంతి. ఎవరైతే మునిగిపోతూ ఉంటారో, వారికే ఆధారాన్ని ఇవ్వడం జరుగుతుంది, వారిని తీరానికి చేర్చేందుకు ఆధారాన్ని ఇస్తారు ఎందుకంటే నావికుడు అన్న పేరైతే భారతవాసులకు తెలుసు. నావికుడి పని - మునిగిపోయేవారిని రక్షించడము. భారతవాసుల నావ మునిగిపోయి ఉందని పిల్లలకు తెలుసు. ప్రతి విషయము భారతవాసుల గురించే ఉంది. ఇతర ఏ ఖండము గురించి ఈ విధంగా చెప్పరు. ఇది కూడా మీరు అర్థం చేసుకుంటారు. సత్యనారాయణుని కథ మరియు అమరనాథుని కథ కూడా ఇక్కడే ఉంటుంది. మీరు ఉదయం మెడిటేషన్ లో కూర్చున్నప్పుడు ఎవరిని గుర్తు చేస్తారు? భక్తి మార్గంలోనైతే ఒకరు ఒకరిని, ఇంకొకరు ఇంకొకరిని తలచుకుంటారు. వారందరి సాధన అయథార్థమైనది. వారికి నేర్పించేందుకు నావికుడు లేక తోట యజమాని అంటూ ఎవరూ లేరు. గురువులు కూడా ఇలా-ఇలా చేయండి అని మెడిటేషన్ నేర్పిస్తారు. స్మృతిలో ఉండేందుకు చాలా ప్రయత్నిస్తారు. యోగ సాధన అని అంటారు. అక్కడ అది మనుష్యులు, మనుష్యుల చేత చేయిస్తారు. ఈ తోటకు మాలి లేక యజమాని పరమపిత పరమాత్మ అని ఇప్పుడు మీకు తెలుసు. ముళ్ళ అడవికి యజమాని రావణుడు. మాయా రావణుడు ముళ్ళ అడవిని తయారుచేస్తాడు. మీ ఈ విషయాల గురించి కూడా కొంతమందికే తెలుసు. మర్చిపోతారు. మాయ మరపింపజేస్తుంది. మెడిటేషన్ లో కూర్చునేటప్పుడు కూడా మాయ ఎన్నో విఘ్నాలను కలిగిస్తుంది. మెడిటేషన్ ఎలా చేయాలి - ఇది కూడా తండ్రి నేర్పిస్తారు. మీరు కర్మయోగులు. పగటి పూట అయితే కర్మలు చేయవలసిందే. ఈ విషయంలో బంధనమేమీ లేదు. పగలు సమయంలో ఎప్పుడూ కూడా మెడిటేషన్ జరగదు. పగటి పూట అయితే తినడము-తాగడము, ఆడుకోవడము, వ్యాపార-వ్యవహారాలను చేసుకోవడం జరుగుతుంది. అవి చేసేటప్పుడు స్మృతి ఏమైనా ఉండగలదా. మేము మొత్తం రోజంతా స్మృతిలో ఉంటాము అనైతే చాలా మంది అంటారు కానీ అది చాలా కష్టము. బాబా తమ అనుభవాన్ని వినిపిస్తారు. అమృతవేళ సమయం సతోగుణీగా ఉంటుంది, ఆ సమయంలో స్మృతి చేయడం సహజము. అమృతవేళ సమయం అన్నింటికన్నా మంచిది. పగలు సమయంలోనైతే కార్య-వ్యవహారాలు ఉంటాయి. అయితే, కర్మలు చేసే సమయంలో స్మృతి స్థిరముగా ఉండగలిగితే చాలా మంచిది. కానీ బాబా తమ అనుభవాన్ని వినిపిస్తారు - నేను బాబా స్మృతిలో ఉంటూ మీతో మాట్లాడాలని ప్రయత్నం చేస్తాను. స్వయంగా తండ్రినైన నేను (ప్రజాపిత బ్రహ్మను) పిల్లలతో మాట్లాడుతున్నాను అని లోపల నషా ఉంటుంది. నేను స్వయంగా మనుష్య సృష్టికి తండ్రిని - ఈ విధంగా భావించడం ద్వారా నషా ఎక్కుతుంది. ఇకపోతే, నేను ఆత్మను, పరమపిత పరమాత్మ అయిన తండ్రిని స్మృతి చేస్తూ మాట్లాడాలి అంటే ఆ స్మృతి చాలా కష్టంగా ఉంటుంది. బాబా తమ అనుభవాన్ని వినిపిస్తారు కదా. తండ్రి నేర్పిస్తారు కూడా. తాము తోట యజమాని - అని వారికి తెలుసు. తోట యజమాని అయితే తప్పకుండా పుష్పాల తోటనే తయారుచేస్తారు. ముళ్ళను ఏమైనా తయారుచేస్తారా. తోటమాలి ముళ్ళ బీజాలను ఏమైనా నాటుతారా. తోటమాలి ఎల్లప్పుడూ తోట యజమానిగా ఉంటారు, పుష్పాలను నాటుతారు. కావున బాబా కూడా పుష్పాలను నాటుతారు. అడవిగా తయారుచేసేది మాయ. మాయ మతముపై నడవడం వలన మనుష్యులు ముళ్ళగా అయిపోతారు. బాబా తోట యజమాని, నావికుడు, దయార్ద్ర హృదయుడు కూడా, బీజరూపుడు కూడా - ఈ జ్ఞానమైతే లభించింది. రాత్రివేళ కూర్చున్నప్పుడు, ఇది ఎంత పెద్ద తోట అని ఆలోచన నడుస్తుంది. మొదట్లో ఎంత చిన్నగా ఉండేది! యోగముతో పాటు జ్ఞానము కూడా కావాలి. మనుష్యుల వద్ద జ్ఞానమైతే ఏమీ లేదు. అనేక రకాల యోగాలను జోడిస్తారు. ఎవరో ఒకరి స్మృతిలో కూర్చుంటూ ఉంటారు. అక్కడ జ్ఞానము యొక్క విషయము లేదు. కాళీ మాత స్మృతిలో కూర్చొని ఉంటే కేవలం కాళి యొక్క ముఖమే ఎదురుగా వస్తుంది. జగదంబను తలచుకుంటూ ఉంటారు. అది భక్తి మార్గము. తండ్రి

స్మృతి కూడా ఉండదు, అలాగే వారసత్వపు స్మృతి కూడా ఉండదు. భక్తిని చాలా రకాలుగా చేస్తారు. మాలను తిప్పుతారు. కొందరైతే గుప్తముగా తిప్పుతారు. మనది కూడా గుప్తమైన మాల. భక్తి మార్గంలో ఈ ఆచార-వ్యవహారాలను ఎంతగా పాటిస్తారు. బాబాకు బాల్యంలో అనుభవం ఉంది. ఏ విధముగా తండ్రి గారు తిప్పేవారో, అలా మేము కూడా వారిని చూసి ఒక చిన్న గదిలో కూర్చొని మాలను తిప్పేవారము. రామ-రామ అని అనేవారము. అంతే, జ్ఞానమేమీ లేదు. ఇప్పుడు పిల్లలైన మీలో అయితే జ్ఞానము ఉంది. అమృతవేళ ఈ మెడిటేషన్ లో కూర్చునే అలవాటు ఏర్పడినట్లయితే చాలా ఆనందం కలుగుతుంది. బాబా తమ అనుభవాన్ని తెలియజేస్తారు. జ్ఞానములో కూడా రమిస్తూ ఉంటారు. ఇది ఎంత పెద్ద తోట. మొదట్లో చిన్నగా ఉండేది. బీజము కూడా గుర్తుకు వచ్చింది, తోట కూడా గుర్తుకు వచ్చింది. తోట ఏ విధంగా తయారవుతుంది - బాబాలో కూడా ఈ జ్ఞానము ఉంది, మనలో కూడా ఈ జ్ఞానం ఉంది. మొత్తం వృక్షమంతా బుద్ధిలోకి వస్తుంది. ఇది లోలోపల నడుస్తూ ఉంటుంది, దీనినే మెడిటేషన్ అని అంటారు. తండ్రి లభించారు అన్న సంతోషము, జ్ఞానం యొక్క సంతోషము కూడా ఉంటుంది. రెండు విషయాలు గుర్తుకు వస్తాయి. ఆ తత్వ జ్ఞానులు ఈ విధంగా మెడిటేషన్ లో కూర్చోరు. వారికైతే తప్పకుండా తత్వమే గుర్తుకు వస్తుంది. కేవలం తత్వములో లీనమైపోవాలి అనుకుంటారు, అంతే. రచయిత మరియు రచన గురించైతే వారికి తెలియనే తెలియదు. కావున వారి విషయం వేరు మరియు పిల్లలైన మీ విషయం వేరు.

బాబా బీజరూపుడు - మనకు ఈ జ్ఞానము ఉంది. రాత్రివేళ కూర్చుంటే మంచి-మంచి ఆలోచనలు వస్తాయి. భక్తి మార్గములో ఏమేమి చేసేవారో అర్థం చేసుకోగలరు. ఎన్ని హఠయోగాలు మొదలైనవి నేర్పిస్తారు. తండ్రిని స్మృతి చేయడం ద్వారా వారి రచన (వృక్షము) అంతా గుర్తుకు వస్తుంది అని ఇప్పుడు వివేకం లభించింది. మనం 84 జన్మల చక్రాన్ని చుట్టి వచ్చాము. ఇప్పుడు మనం తిరిగి వెళ్తాము. ఈ డ్రామా చక్రము తిరుగుతూ ఉంటుంది. జ్ఞాన ధనాన్ని కూడా స్మృతి చేస్తారు, ధనాన్ని ఇచ్చేవారిని కూడా స్మృతి చేస్తారు. ఎంతగా స్మృతిలో ఉంటారో అంతగా అవస్థ పరిపక్వముగా అవుతూ ఉంటుంది. మెడిటేషన్ లో మనం ఎలా కూర్చుంటాము అనేది మీరు ఎవరికైనా అర్థం చేయించవచ్చు. మనుష్యులకైతే ఫలానా వారిని స్మృతి చేయండి అంటూ అనేక రకాల మతాలు లభిస్తూ ఉంటాయి. ఇక్కడ మనమందరమూ ఒకే మతముపై ఉన్నాము, ఒక్కరి స్మృతిలోనే ఉంటాము. చిన్నా, పెద్దా, వృద్ధులు - అందరికీ ఒకే మతము లభిస్తుంది. మెడిటేషన్ లోనైతే కూర్చోవలసి ఉంటుంది కదా. ఆత్మలమైన మనమే పరమాత్మగా అయితే అవ్వలేము. ఆత్మ అంటుంది - నేను 84 జన్మలు పూర్తి చేసాను, ఇప్పుడు తిరిగి వెళ్ళాలి. పరమాత్మ ఏమైనా ఈ విధంగా అంటారా? వారు పునర్జన్మలలోకి రారు. మీ వద్దకు ఎవరైనా వచ్చినప్పుడు వారిని హాలులోకి తీసుకురండి. కొందరు మంచి-మంచి వ్యక్తులు వచ్చినప్పుడు చూడండి, వారికి అర్థం చేసుకునే కోరిక ఉంటే ఇక్కడకు తీసుకురండి, మనం మెడిటేషన్ ఎలా చేస్తామో వారికి అర్థం చేయించండి. రాత్రివేళలో కూడా మెడిటేషన్ చేస్తారు, పగలు సమయంలో కూడా చేస్తారు. మనం ఒక్క తండ్రిని స్మృతి చేస్తాము. నన్ను స్మృతి చేయండి మరియు రచన యొక్క చక్రాన్ని స్మృతి చేయండి అని తండ్రి ఆజ్ఞ ఉంది. 84 జన్మలు అని కూడా అంటూ ఉంటారు. తప్పకుండా మొట్టమొదట దేవీ-దేవతలు ఉండేవారు. వారికే 84 జన్మలు ఉంటాయని అంటూ ఉంటారు. ఈ చక్రము రహస్యాన్ని మంచి రీతిలో అర్థం చేయించవలసి ఉంటుంది. మనకు తండ్రి మరియు వారి రచన యొక్క ఈ చక్రము గుర్తుంటుంది. తండ్రి స్మృతి మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానము బుద్ధిలో ఉంది. మనందరిదీ ఒకే మతము. మనం శ్రీమతముపై ఉన్నాము. ఆ పతిత-పావనుడైన తండ్రియే వచ్చి అనంతమైన స్వర్గ వారసత్వాన్ని ఇస్తారు. కావున తండ్రిని తప్పకుండా స్మృతి చేయవలసి ఉంటుంది కదా. తండ్రి ద్వారానే మనం వారసత్వాన్ని పొందుతాము. ఆ తర్వాత పడిపోతాము, అంతిమంలో పతితులుగా అయిపోతాము. తండ్రి రచయిత కావున రచన యొక్క జ్ఞానాన్నే ఇస్తారు. గాడ్ ఫాదర్ నాలెడ్జ్ ఫుల్, పతిత-పావనుడు. కావున తప్పకుండా పతిత ప్రపంచములోకి వచ్చి పావనముగా తయారుచేస్తారు కదా. ఈ విధంగా మీరు ఎవరికైనా కూర్చుని అర్థం చేయిస్తే వారు ప్రభావితులవుతారు. మీరు చెప్పండి, కేవలం బాగుంది-బాగుంది అని అంటూ వెళ్ళకండి, వీటిని ప్రాక్టికల్ లోకి తీసుకురావాలి అని. శిరస్సుపై జన్మ-జన్మాంతరాల భారము చాలా ఉంది. ఇందులో సమయం పడుతుంది.

మీరు ఇలా అర్థం చేయించాలి - బాబా వచ్చి ఉన్నారు, మృత్యువు ఎదురుగా ఉంది, నిర్లక్ష్యం చేసినట్లయితే వారసత్వాన్ని పొందలేరు. శుభ కార్యములో ఆలస్యం చేయకూడదు. ఇప్పుడు నేర్చుకొని వెళ్ళండి. ఈ మెడిటేషన్ లో కూర్చోవడం ద్వారా మీకు నషా మంచిగా ఎక్కుతుంది. ఇప్పుడు తండ్రిని స్మృతి చేయండి. వీరు మీకు తండ్రే కదా. భక్తి మార్గములో జన్మ-జన్మాంతరాలు స్మృతి చేస్తూ వచ్చారు. లౌకిక తండ్రి అయితే ప్రతి జన్మలోనూ మారుతారు, అయినా కూడా మీరు నిరాకార తండ్రిని తప్పకుండా స్మృతి చేస్తారు ఎందుకంటే వారు అవినాశీ తండ్రి. వినాశీ (లౌకిక) తండ్రి

నుండి వినాశీ వారసత్వము లభిస్తుంది. అవినాశీ తండ్రి నుండి అవినాశీ వారసత్వము లభిస్తుంది. మనం ఒక్క శ్రీ శ్రీ యొక్క శ్రీమతము ద్వారా శ్రేష్ఠముగా అవుతాము. ఆది సనాతనమైనది అయితే దేవీ-దేవతా ధర్మమే. దాని నుండి ఇతర వంశాలు వెలువడుతాయి. సన్యాసులది రజోప్రధాన సన్యాసము. ఇది సతోప్రధాన సన్యాసము. ఇది ఉన్నదే రాజయోగము.

భారత్ యొక్క ముఖ్య శాస్త్రము గీత. కావున తండ్రి మాకు ఇటువంటి మెడిటేషన్ నేర్పిస్తారు అని మెడిటేషన్ కోసం అర్థం చేయించాలి. భగవంతుడు అని మనుష్యులను ఎప్పుడూ అనలేరు. భగవంతుడు అయితే అందరికీ ఒక్కరే ఉండాలి కదా. వారే పతిత-పావనుడు, వారే హెవెన్లీ గాడ్ ఫాదర్ మరియు రావడం కూడా భారత్ లోనే వస్తారు. వారికి భక్తి మార్గములో ఎంత పెద్ద మందిరము తయారుచేయబడి ఉంది. ఆ శ్రీ శ్రీ ఇచ్చే మతము ద్వారానే మనం శ్రేష్ఠముగా అవుతాము. ఈ విషయాలను కూర్చొని అర్థం చేసుకోండి. తండ్రి మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాలను తెలుసుకోండి. ఇవి ఇంకెవరికీ తెలియవు. సత్యయుగ ఆయువును ఇంతే చెప్తారు. మొదట వృక్షము కొత్తగా ఉంటుంది, అప్పుడు దానిని స్వర్గము అని అంటారు. తర్వాత అది శిథిలావస్థకు చేరుకుంటుంది. ఇప్పుడు ఈ ప్రపంచమంతా నరకముగా ఉంది. ప్రతి ఇల్లు మాత్రమే కాదు, మొత్తం ప్రపంచమే నరకముగా ఉంది. ఇది ఉన్నదే ముళ్ళ అడవి. ఒకరికొకరు ముళ్ళనే గుచ్చుకుంటూ ఉంటారు. తండ్రి వచ్చి అల్లాహ్ యొక్క పుష్పాల తోటగా తయారుచేస్తారు. తండ్రి వచ్చి స్వర్గాన్ని స్థాపన చేస్తారు. పుష్పాల తోట అని దేనిని అంటారు మరియు ముళ్ళ అడవి అని దేనిని అంటారు అనేది మీకు తెలుసు. మీరు దైవీ పుష్పాలుగా తయారవుతున్నారు. కావున చింతన నడుస్తూ ఉండాలి. బాబాలో కూడా ఈ జ్ఞానము ఉంది. పిల్లల్లో కూడా ఈ జ్ఞానము ఉంది. ఇలాంటి-ఇలాంటి ఆలోచనలు చేయడం ద్వారా రాత్రివేళలో చాలా ఆనందం కలుగుతుంది. ఇలా-ఇలా అర్థం చేయించాలి, పాపం వారికి ఏమీ తెలియదు, అందుకే మనకు దయ కలుగుతుంది. ఓ గాడ్ ఫాదర్ అని అంటారు. కానీ తండ్రి గురించి మరియు వారి రచన గురించి తెలియదు. మనం కూడా ఇప్పుడు అల్లాహ్ పిల్లలుగా అయ్యాము. అర్థం చేయించేందుకు కూడా చాలా నషా కావాలి. అవినాశీ జ్ఞాన రత్నాలు ఉన్నాయంటే మరి వాటిని దానం చేయాలి. దానము చేసేవారిని చాలా-చాలా మహిమ చేస్తారు. వార్తాపత్రికలలో కూడా వేస్తారు. ధార్మిక మనసు కలవారే దానం చేస్తారు. మీరు ఉన్నదే ధార్మిక మనసు కలవారు. దానమే చేయకపోతే ఏం లభిస్తుంది? దానమైతే తప్పకుండా చేయాలి. జ్ఞాన దానము చేయడమైతే చాలా సహజము. మేము ఈ విధంగా మెడిటేషన్ లో కూర్చుంటాము, ఈ ప్రపంచపు చక్రము ఈ విధంగా తిరుగుతుంది అని బాబా తెలియజేస్తారు. మొదట ఒకే ధర్మము ఉండేది. తర్వాత ఈ ధర్మాలు వెలువడ్డాయి. ఇవన్నీ వంశాలు. ఈ విషయాలు పిల్లలైన మీ బుద్ధిలో కూర్చోవాలి. మనుష్యులకు యోగం అంటే చాలా అభిరుచి ఉంటుంది. మా మెడిటేషన్ ను వచ్చి చూడండి అని చెప్పండి. ధార్మిక మనసు కలవారు ఎవరైతే ఉంటారో, వారు మెడిటేషన్ హాలును చూసి సంతోషిస్తారు. ధార్మిక మనసు కల మనుష్యులు ఎప్పుడూ పాపం చేయరు. మీ వద్ద అర్థం చేయించేందుకు పాయింట్లు అయితే చాలా ఉన్నాయి. కానీ పిల్లలు నంబరువారుగా ఉన్నారు. కొందరికి బుద్ధి తాళమే తెరుచుకోదు. తండ్రిని స్మృతి చేయకపోతే తాళం ఎలా తెరుచుకుంటుంది? ఇది చాలా సహజమైన విషయము. మనం స్మృతిలో ఎలా కూర్చొంటాము అనేది అర్థం చేయించాలి. మనం ఎవరిని స్మృతి చేస్తాము అనేది మనుష్యులకు తెలియదు. మనకు నేర్పించేవారు స్వయం నిరాకార పరమపిత పరమాత్మ, వారు అందరికీ తండ్రి. ఆ పతిత-పావనుడైన గాడ్ ఫాదర్ మనకు రాజయోగాన్ని నేర్పిస్తారు. ఇప్పుడిక మీరు నేర్చుకోండి, నేర్చుకోకపోండి. మనందరిదీ ఒకే మతము. శ్రీ శ్రీ నుండి మనం మతాన్ని తీసుకుంటున్నాము. ఇదే లక్ష్యము-ఉద్దేశ్యము. తండ్రి ఏ విధంగా నాలెడ్జ్ ఫుల్ గా ఉన్నారో, పిల్లలు కూడా అదే విధంగా ఉన్నారు. మనుష్యుల నుండి దేవతలుగా ఒక్క తండ్రియే తయారుచేస్తారు. ఇలా-ఇలా ఆలోచించడం ద్వారా రాత్రివేళలో కూడా చాలా ఆనందం కలుగుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అమృతవేళ లేచి స్మృతిలో కూర్చుని జ్ఞానాన్ని రమిస్తూ ఉండాలి. జ్ఞాన ధనాన్ని కూడా స్మృతి చేయాలి, అలాగే జ్ఞాన దాతను కూడా స్మృతి చేయాలి.

2. ఈశ్వరీయ నషాలో ఉంటూ సేవ చేయాలి. అందరికీ మెడిటేషన్ చేసే సహజమైన విధిని అర్థం చేయించాలి. ఏక

మతము కలిగి ఉండాలి.

వరదానము:- ఆత్మిక ప్రసన్నత యొక్క వైబ్రేషన్ల ద్వారా సర్వులకు శాంతిని మరియు శక్తిని అనుభూతి చేయించే సర్వ ప్రాప్తి స్వరూప భవ

ఏ పిల్లలైతే పరమాత్మ ప్రాప్తులతో సంపన్నంగా, సర్వ ప్రాప్తి స్వరూపులుగా ఉంటారో, వారి ముఖము ద్వారా ఆత్మిక ప్రసన్నత యొక్క వైబ్రేషన్లు ఇతర ఆత్మల వరకు చేరుకుంటాయి మరియు వారు కూడా శాంతిని మరియు శక్తిని అనుభూతి చేస్తారు. ఏ విధంగా ఫలదాయకమైన వృక్షము తన శీతలతతో కూడిన నీడ ద్వారా మనుష్యులకు శీతలతను అనుభవము చేయిస్తుందో మరియు దాని ద్వారా మానుష్యులు ప్రసన్నులవుతారో, అదే విధంగా మీ ప్రసన్నత యొక్క వైబ్రేషన్లు తమ ప్రాప్తుల నీడ ద్వారా తనువు-మనసుకు శాంతిని మరియు శక్తిని అనుభూతి చేయిస్తాయి.

స్లోగన్:- ఎవరైతే స్మృతి స్వరూపులుగా ఉంటారో, వారికి ఎటువంటి పరిస్థితి అయినా ఆటలా అనుభవమవుతుంది.